# లత్కోరి 'లగడపాటి'కి ప్రేమతో...

తెలంగాణ ప్రజలు ముద్దుగా లత్కోరి లగడపాటి, బొద్దుగా బద్మాష్ రాజగోపాల్‌గా పిలువబడే ఈయన అసలు పేరు లగడపాటి రాజగోపాల్ అలియాస్ ల్యాంకో రాజగోపాల్. వృత్తిరీత్యా బడా పారిశ్రామికవేత్త వ్యాపారంలో అవకతవకలను కప్పిపుచ్చుకునేందుకు ఈ మధ్యనే రాజకీయ రంగు పులుముకొని విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా కోట్ల రూపాయలను కుమ్మరించి ఓట్లు కొన్నాడు. ఈయన మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్‌కు కుడిభుజమైన ఉపేంద్రకు స్వయాన అల్లుడు. అయితే వెన్నుపోటు రాజకీయ తీర్థం పుచ్చుకున్న రాజగోపాల్ సొంత మామకు చెక్ పెట్టి దొడ్డి దారిన రాజకీయాల్లోకి ప్రవేశించాడు. గత కొన్ని సంవత్సరాల నుండి లత్కోరికి మానసిక రోగం ముదిరి తెలంగాణ ప్రజలు తమ యాసపై, భాషపై, బతుకుపై దాడి జరిగినప్పుడు గోసవెల్లబుచ్చితే ఇతను 'సమైక్య' నాదంతో సంకలునాకుతుంటాడు. ఇతనికి వచ్చిన మానసిక రోగానికి తెలంగాణ వాసులు చందాలు వేసుకొని హైదరాబాద్ 'నిమ్స్'లో చికిత్స కోసం సన్నహాలు చేస్తే, డాక్టర్లకు చెప్పకుండా లగడపాటి పారిపోయాడు. ఇతనికి ఇద్దరు భార్యలతో పాటు చాలా మంది X,Y,Z లు ఉన్న సంగతి యావత్ సీమాంధ్రకు తెలుసు. అయితే ప్రతిసారి ఏదో రకంగా పత్రికలలో కనిపించాలన్న కోరిక ఇతడి పిచ్చికి ప్రాథమిక లక్షణం. అసలు ఈ లత్కోరి లగడపాటి లాలూచి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ప్రభుత్వ భూముల కబ్జా :** మోసగాళ్ళకే మోసగాడైన లత్కోరి లగడపాటి మొదట తన వ్యాపారాన్ని "ల్యాంకో టెక్నాలజీ ప్రై॥ లిమిటెడ్" పేరుతో ప్రారంభించి, అంచలంచలుగా తన లత్కోరి సామ్రాజ్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా స్థాపించాడు. ఒక్కొక్క మోసానికి ఒక్కొక్క కంపెనీని రిజిస్టర్ చేస్తూ మొత్తం 50కి పైగా బినామీ కంపెనీలను సృష్టించాడు. రాజకీయంలోకి వచ్చిన వెంటనే జూన్, 2005లో "ల్యాంకో టెక్నాలజీ పార్కు ప్రై॥ లిమిటెడ్"గా, నవంబర్, 2005లో "ల్యాంకో మంత్రి టెక్నాలజీ పార్కు ప్రై॥ లిమిటెడ్", జులై, 2006 "ల్యాంకో హిల్స్ టెక్నాలజీ పార్కు ప్రైవేట్ లిమిటెడ్"గా వీటి అన్నింటితో పాటు "ల్యాంకో ప్రాపర్టీస్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రై॥ లిమిటెడ్" (ల్యాంప్రో) సృష్టించి ఐ.టీ పార్కులల్లో, S.E.Z లలో విలువైన కోట్లాది రూపాయల భూములను మింగింది ఈ అనకొండ. తన కబ్జాలలో ఒక ఉదా॥ తీసుకుంటే హైదరాబాద్ నగరంలోనే అత్యంత ఖరీదు పలికిన మనికొండలో, సెజ్ పేరుతో ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు భూమిని స్వాధీనం చేసుకొని అప్పనంగా 108 ఎకరాల భూమిని బుక్కి దానికి 'ల్యాంకో హిల్స్' అనే నామకరుణ చేసి వినియోగదారుల నుండి వేలాది కోట్ల రూపాయలు వసూలు చేసుకున్నాడు. ల్యాంకో లెక్కల ప్రకారం దీని విలువ సుమారు రూ.7,500 కోట్లు ఉంటుందని, ఇది భారతదేశంలోనే అతి పెద్ద వెంచరని సొంతడబ్బు ఈ లత్కోరి కొట్టుకున్నాడు, 18.5 మిలియన్ S.F.T ల నిర్మాణానికి ప్రతిపాధించారు. వాస్తవంగా ఆ భూములు వక్ఫ్‌బోర్డు ఆధీనంలోని **'హుస్సెన్‌షావలీ'** దర్గాకు చెందిన 1600 ఎకరాలలో నుండి 830 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని లగడపాటి లాంటి సమైక్య వాదులకు సమర్పయామి చేసింది. ఈ విషయమై పార్లమెంట్‌లో తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. స్పీకర్ వెంటనే స్పందించి సంయుక్త పార్లమెంటరీ కమిటీ నియమించి ల్యాంకో భూకబ్జాలపై విచారణ జరిపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి కోరినన్ని కోట్లు కుమ్మరించి ప్రభుత్వ భూమిని గుళ్కాయస్వాహా చేసిన గణచరిత్ర ఈ లత్కోరిది. ఈ విషయమై 2007 సం॥లో హైకోర్టులో ప్రజావాజ్యాల పిటీషన్‌ను దాఖలు చేశారు. లత్కోరి విధానంతో లగడపాటి లాబీని బాగా లాభపరిచి, ప్రభుత్వం నుండి కోర్టులో వాస్తవాలు పడకుండా చూసుకొని స్టే ఎత్తివేయించుకున్నాడు. ఇంకేముంది అందరూ ఊహించినట్టే వక్ఫ్‌బోర్డు కూడా సుప్రీంకోర్టుకెల్లకుండా లత్కోరితో లాలూచిపడింది. తెలంగాణ ప్రజలు, ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేస్తుంటే ల్యాంకో హిల్స్ పునాదులు కదిలిపోతాయని, సెజ్ చట్టంతో ల్యాంకో హిల్స్ కూలిపోతుందని, ప్రత్యేక తెలంగాణ వస్తే దేశవ్యాప్తంగా విస్తరించిన ల్యాంకో హైడ్రో పవర్ ప్రాజెక్టులకు బొగ్గు సరఫరా నిలిచిపోతుందని పిచ్చి ముదిరి విచిత్ర ప్రకటనలు, విచిత్ర వేషాలు వేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సమైక్యం పేరుతో బ్లాక్‌మెయిల్ చేస్తూ పూటగడుపుకోవడానికి లగడపాటి పాట్లు పడుతున్నాడు.

**దొంగ అఫిడవిట్ :** వ్యాపార రంగం నుండి రాజకీయాలలోకి వచ్చినందుకు వ్యాపార రంగంలో తప్పుడు ఆఫిడవిట్లు సమర్పించి కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆధాయ పన్నులను ఎగ్గొట్టడంలో గణాపాటి అయిన ఈ లత్కోరి లగడపాటి వ్యాపార జిమ్మిక్కులను రాజకీయంలో కూడా ప్రదర్శిస్తున్నాడు. తాను మొదటిసారిగా ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు తనకు ముగ్గురు కొడుకులు అన్న వాస్తవాన్ని కప్పిపెట్టి, కేవలం ఇద్దరు కొడుకులే అన్నట్లు ఎలక్షన్ కమీషన్‌కు తప్పుడు అఫిడవిట్లు ఇచ్చిన కసాయి ఈ లగడపాటి. అదే విధంగా తెలంగాణ భూముల పుణ్యమని వేలాది కోట్లకు పడిగెత్తిన లగడపాటి ఎలక్షన్ కమీషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో కేవలం రూ.299 కోట్లు ఆస్థులున్నట్లు పేర్కొన్నాడు. అయినా అతని ఆస్తులు మాజీ ముఖ్యమంత్రులైన చంద్రబాబు, వై.ఎస్.ఆర్‌ల కంటే ఇతని ఆస్తులు ఎక్కువగా ఉండడం గమనర్హం.

**హవాలా కింగ్ :** లగడపాటి రాజగోపాల్ కేంద్ర మంత్రులను తన లాలూచిలో పెట్టుకోవడమే కాకుండా వారి బినామీ ఆస్తులకు సంరక్షకునిగా వ్యవహరిస్తున్నాడన్న విషయం కాంగ్రెస్ పార్టీలో అందరికి తెలుసు. ఈ అభియోగానికి నిదర్శనంగా మార్చి, 2007లో హైదరాబాద్ విమానాశ్రయంలో అధికారులు 'ల్యాంకో ఇన్‌ఫొటెక్ మేనేజింగ్ డైరెక్టర్ జి.వెంకటేశ్‌బాబు దగ్గర నుండి రూ. 34 లక్షల అపరాధ సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తమదైన శైలిలో లాఠీ ఝులిపించగానే ఈ పాపం లత్కోరి లగడపాటిదన్న విషయాన్ని వెంకటేశ్‌బాబు బయటకు కక్కాడు. ఇదే తరహాలో ప్రస్తుత శంషాబాద్ కొత్త ఎయిర్‌పోర్టు యాజమాన్యంతో లోపాయికారి ఒప్పందాన్ని కుదుర్చుకున్న ఈ లత్కోరి తన 'హవాలా' వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగిస్తున్నాడని విశ్వాసనీయ వర్గాల బోగట్టా.

**ఇన్సూరెన్స్ కుంభకోణం :** 'ల్యాంకో ఇన్‌ఫొటెక్' పేరుతో లత్కోరి లగడపాటి కోట్లాది రూపాయల ఇన్సూరెన్స్ కుంభకోణం ద్వారా ప్రభుత్వానికి పెద్ద శఠగోపం పెట్టారు. ప్రభుత్వ వైద్య, ఆరోగ్య హౌసింగ్ సంస్థకు చెందిన కోట్లాది రూపాయల ప్రీమియం నిధులను

గుట్టుచప్పుడుకాకుండా దిగమింగాడు. 'ల్యాంకో ఇన్‌ఫోటెక్ పాలసీ నెం.610200/44/08/03/600 00027లో చాలా అవకతవకలు ఉన్నాయని ఈ విషయమై విజిలెన్స్ విభాగంతో విచారణ జరుపుతున్నట్లు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జి.శ్రీనివాస్ పేర్కొన్నాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తన భవిష్యత్తు ఏమవుతుందోనని తీవ్రంగా ఆలోచించి పిచ్చి ముదిరిందని లగడపాటి స్నేహితులు చెప్పడం శోచనీయం.

**ఏడుకొండలవాడికి పంగనామాలు :** కలియుగ దైవంగా అందరూ కొలిచిమొక్కే వెంకటేశ్వరస్వామి, కోరిన వారికి కోరినట్టుగా అన్ని కోర్కెలను తీర్చే తిరుమలేశుని సహితం ఈ లత్కోరి వదలలేదు. తిరుమలలో నిర్మాణంలో ఉన్న వేదవిశ్వవిద్యాలయంలో అందింది అందినంత దోచుకున్న దొంగ ఈ లగడపాటి. 'కార్' (కాంట్రాక్టర్ ఆల్ రిస్క్) నిబంధనలను అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయల సొమ్ముతో లత్కోరి లాభ పడ్డాడు. అదే విధంగా తెలంగాణలోని బాసర అమ్మవారి సన్నిధిలో ఉన్న ఇండియన్ ఇనిస్టూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (IIIT) లో ఇన్సూరెన్స్ కుంభకోణానికి  పాల్పడ్డాడు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలైన ఒంగోలు, శ్రీకాకుళం, విశాఖపట్టణం తదితర జిల్లాలలో ల్యాంకో ఇన్ఫోటెక్ భారీగా అవకతవకలకు పాల్పడింది.

**అంతర్జాతీయ ఓడరవాణా టెర్మినల్ రేపు వివాదం :** ప్రపంచ దేశాలు ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన 'విజింజం అంతర్జాతీయ ఓడరవాణా టెర్మినల్ వివాదంలో ల్యాంకో ప్రపంచ స్థాయి దోపిడికి ఆరంగేట్రం చేసింది. కేరళ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా భారత ప్రభుత్వం నిర్మించే ఈ ప్రాజెక్టుకు "గ్లోబల్ టెండర్స్" ద్వారా బిడ్డింగ్‌లను ఆహ్వానించగా ప్రపంచస్థాయి నిర్మాణ సంస్థ అయిన 'జూమ్' డెవలపర్స్ వేలం పాటలో ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. అయితే రాజకీయంగా పలుకుబడి వున్న ల్యాంకో దొడ్డిదారిన రూ. 5300 కోట్ల రూపాయల పనులను దక్కించుకుంది. ఈ విషయంతో అవాక్కయిన జూమ్ డెవలపర్స్ సుప్రీంకోర్టు ఆశ్రయించారు. ల్యాంకోకు మొట్టికాయ వేసిన సుప్రీంకోర్టు ఆ ప్రాజెక్టుకు 'జూమ్' డెవలపర్స్‌కు కేటాయించాలని తీర్పునిచ్చింది. అదే విధంగా జూమ్ డెవలపర్స్‌కు, ప్రభుత్వానికి నష్టపరిహారం చెల్లించాలని అభిప్రాయం వ్యక్తంచేసింది.

**పవర్ కుంభకోణం :** 2001-2006 సం॥ ఆర్థిక సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి సమైక్యబాబు 'ల్యాంకో కొండపల్లి పవర్‌ప్రాజెక్టు'కు ప్రభుత్వం రూ. 586 కోట్లు లత్కోరి లగడపాటికి అప్పనంగా అప్పచెప్పింది. అయితే తమ నక్కజిత్తుల తెలివితేటలతో ల్యాంకో అదనంగా మరో 350 కోట్లను బుక్కింది. పవర్ కొనుగోల్ల అగ్రిమెంటు ప్రకారం ప్రభుత్వం 1999-2000 సం॥లరానికి గాను ఎ.పి.జెన్‌కో నుండి రూ.1.43కి ఒక యూనిట్‌ను, జి.వి.కె పవర్ ప్రాజెక్టుల నుండి రూ.2.94కు ఒక యూనిట్‌ను, స్పెక్ట్రమ్ నుండి రూ. 2.58కు ఒక యూనిట్‌ను కొనుగోలు చేయగా సమైక్యబాబు లగడపాటిపై ప్రేమతో ల్యాంకో పవర్ ప్రాజెక్టు నుండి రూ.7.94కు ఒక యూనిట్‌ను కొనుగోలు చేయడం వీరి అవినీతి రంకుకు అద్దం పడుతుంది. రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో 'ల్యాంకో ససాన్' వివాదం భారతదేశాన్ని మొత్తం కుదిపేసింది. ల్యాంకో అవినీతిపై అక్కడ పాలకులు, ప్రతిపక్షాలు ఉద్యమాలబాట పట్టింది నగ్నసత్యం. పంజాబ్ రాష్ట్రంలో ల్యాంకో "రాజ్‌పుర టర్మినల్ ప్లాంట్" వేలం వ్యవహారంలో లాలూచిపడిందని పంజాబ్ స్టేట్ ఎలక్ట్రీసిటి బోర్డు (PSEB) ఇంజనీర్లు నిరసన వ్యక్తంచేశారు. 2008 ఫిబ్రవరిలో హర్యానా రాష్ట్ర ఆర్థిక మంత్రి సంపత్‌సింగ్ ల్యాంకో "అమర్ కాంటక్ టర్మినల్ పవర్ ప్రాజెక్టు"లో అవకతవకలు జరిగాయని అసెంబ్లీకి విచారణ కమిటీ నివేదికను సమర్పించారు. ఇవే కాకుండా ల్యాంకోకు హిమాచల్ ప్రదేశ్‌లో 21 హైడ్రో ప్రాజెక్టులు, కర్నాటకలోని మంగుళూర్, తమిళనాడు, ఒరిస్సాలతో పాటు ఇండోనేషియా లాంటి దేశాలలో ల్యాంకో దోపిడి సామ్రాజ్యం విస్తరించింది.

ఇంత గలీజ్ చరిత్ర కల్గిన లత్కోరి లగడపాటి తెలంగాణ బతుకు చిత్రంపై జోక్‌లేయడం, బద్మాష్ దీక్షలు చెయ్యటం అలవాటయిపోయింది. అన్నమో భద్రాచలం రామచంద్రా! అని చింద్రమైన బతుకు చిత్రాన్ని సరిదిద్దుకోవడానికి అలుపెరుగని పోరాటం చేస్తున్నా తెలంగాణ ప్రజలకు ఈ లత్కోరి ఓ 'జోకర్'ల కనిపిస్తాడు. 2004వ సం॥లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ తెలంగాణకు 'సై' అన్నప్పుడు ఈ సన్యాసి  ఏం చేస్తున్నాడని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇతడికి సమైక్యాంధ్రలో జె.సి.దివాకర్‌రెడ్డి లాంటి బలుపెక్కిన 'రియల్' బాడ్‌కావ్‌ల అండదండలు ఉండడంతో రెచ్చిపోయి పిచ్చిచేష్టలు చేస్తున్నాడు. తెలంగాణ రాష్ట్రం లత్కోరి దొంగ దీక్షలను, సంకనాకుడు ఉద్యమాలను చూస్తున్నారు. తెలంగాణ బతుకు పోరాటం కేవలం వారి బతుకుల్ని  బాగుపర్చుకోవడానికి, కాని బలిసిన బాడ్‌కావ్‌లను దోచుకోవడానికి కాదు. మేము తిరుపతి హుండీలో మా భాగానికి పోరాడటంలేదు. గోదావరి జిల్లాల్లోని 'తేల్' (ఆయిల్ & నేచురల్ గ్యాస్‌కు) నిక్షేపాలకోసం కొట్లాడటంలేదు. కేవలం మా కొలువులు మాకు కావాలీ, మా చదువులు మాకు సొంతం, మా సహజవనరులపై మాకు స్వేచ్ఛ, నదీజలాల పంపకం, అన్న అజెండాతో తెలంగాణ ప్రజలు ఆకరి పోరు చేస్తున్నారు. లత్కోరి లగడపాటి ఒళ్ళుదగ్గర పెట్టుకొని ఒక్క మాటను ఆలకించు **'మేము సాగించే ప్రత్యేక పోరు తెలంగాణ ప్రాంతంలో నివాసం ఉంటున్న సీమాంధ్ర సెటిలర్స్‌కు వ్యతిరేకం కాదు, వారికోసం  మా ప్రాణాలు ఫణంగా పెట్టడానికి సిద్ధం'** ప్రాంతీయ విభేదాలు లేని కళాకారులను అభిమానిస్తాం, వివక్షలేని విద్యా సంస్థలకు విజయాలను అందిస్తాం. కాని తెలంగాణ సహజవనరులపై, యాసపై, భాషపై, సంస్కృతిపై దాడి జరుగుతే ఊరుకోము. మా మనోభావాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే నీ లాంటి లత్కోరులతో పాటు నీ లాబీలో ఉన్న గుంటనక్కలన్నింటిని తెలంగాణ నుండి తరిమి కొడుతాం ఇదే మా హెచ్చరిక. అదే మా తెలంగాణ ప్రథమ అజెండా, ఇప్పటికైనా నీకు ముదిరిన పిచ్చిని ఢిల్లీలోని "ఎమ్స్"లో చికిత్స చేయించుకొని వస్తే బాగుంటుంది. లేకుంటే నీ బతుకు దుమ్ము దుమారమే. "ల్యాంకో హిల్స్‌పై మా తెలంగాణ జెండా ఎగరడం కాయమే.



**జై తెలంగాణ**


**ఇట్లు**

**సిల్వేరి శ్రీశైలం,** జర్నలిస్టు

తండ్రి. కీ.శే॥ సిల్వేరి పోల్కయ్య

పుట్టుమచ్చలు : 1. పొట్టపైన, 2. మెడపైన

ఊరు : కొత్తపేట, మం: సరూర్‌నగర్, జిల్లా: అత్రాఫ్ బల్దా

***తెలంగాణ రాష్ట్రం***

సెల్ : 9866333316




**జైజై తెలంగాణ**